ఆకులన్నియు ద్రుంచి అన్ని కొమ్మలను॥ చండాడి సొదలెల్ల దండిగా పీకేసి। వే
ళ్ళతో చెట్లెల్ల వెతకి పెరికేసి॥ పువ్వులన్నియుబట్టి బొత్తిగా గాల్చేసి। తరువు
లన్నియుబట్టి ధరపైనికూల్చి॥ ప్రళయవాయువువలెను బ్రహ్మాండమదరం
గ। పర్వతాగ్రంబులను పట్టి వేగమున॥ వాడిగా విలపిల్లు వజ్రాయుధము వ
లెను। ద్రుంచి నేలనుకూల్చి ధృతులుమీరంగ॥ మదపుటేనుగవలెను మట్టి
కొలనుల నెల్ల। ఆరామముల నెల్ల జారగాఁ బెరికి॥ అతిదారుణముగాను అంజ
నీతనయుండు। సంచరింపుచు నున్న సమయంబులోను॥ శుకములును పికము
లును బకములును శారికలు। కోలాహలధ్వనులు గొల్లుగాఁజేయ॥ భల్లూక
ములు పులులు పందులును సింగములు। అతిభీకరముగాను అరచుచుండంగ॥
విని లంకలోనున్న దనుజులందరు మిగుల। తత్తరమొందుచును త్వరగ పరుగి
డుచు। వచ్చుచుండగ హనుమ హెచ్చుగా నిప్పుడు। అతిభీకరముగాను అన్ని
దిక్కులును। పిక్కటిలుచుండంగ పక్కవస్త్రాదెస। మారుతితనయుండు
ధీరుడై చెలఁగి॥ ఘోరణాస్త్రవిధముకు [illegible] యుండగనం

| నెలతభూపుత్రి॥ దానవుని దించువనుజకాంతలు వేగ। తమలుగిరులును
దిరిగి ధరపైనిబడిన॥ చప్పుళ్ళుమృగముల నందఱ్ళుపక్షుల। ధ్వనులువినుచు
నులేచి నిత్తరమునొంది॥ సీతనువీక్షించి చిటపటలాడుచును। పెక్కుమా
టలునీతో పిలుచున్నట్టి॥ మర్కటం బెవ్వడు మావనములన్నిటిని। పెరికి
వేయుదొడంగె పెంకితనమునను॥ అని రాక్షసస్త్రీలు ఆమెతో బలుకంగ॥
వారితోమతసీత తిరుగాబలికె॥ దానవులందరును వ్రాసిమా ఋలుపన్ని
హింసించుటకునన్ను యీవిధముగాను॥ ఆరాటములు కొట్టి పోవుచున్నా
రు। దానవమాయలను నిగ తెలియగలన॥ మీమాయలన్నియును మీకు
తెలియగవలెను। పాముల కాళ్ళు యాపాము లేయెరుగు॥ ఆమాటలాలించి
యాదానవాంగనలు। కొందరుభయముచే గొబ్బునజనిరి। మరికొంతర
చోట మగువజానకివద్ద। కాపులుగానుండ గడమకొందరును। పరువారి

వనము పెరుకుచున్నట్లు రావణునికి జెప్పుట.

రావణును భయముచేవణకంగ। పలికిచందమున భయసంభ్రములను॥
అసురనాథావినుము అమరేంద్రదూతయో। ధనపతిదూతయో దశరథు
నిసుతుని। ఆజ్ఞచేజానకిని అన్వేషణముజేయ। వచ్చినదూతయో హెచ్చు
గానొక్క॥ వానరుండరుదెంచి జానకితో మతిను। ప్రియవాక్యములుకొన్ని
ప్రీతితో బలికి॥ ఉగ్రరూపము దాల్చి యుత్సాహములుమీర। వనమెల్ల జె
రికేసి జనకతనయున్న॥ చెట్టుమాత్రంబు ముట్టుకొనకనువాడు। కాలా
గ్నిరుద్రుడై గర్జిలుచున్నాడు॥ వానరుండెవ్వడని జానకినిమేమడుగ। తన
కు తెలియదటంచు కినుకచే బలికె।గనుకనా వానరుడు జనకతనయనువెదు
క। రాముని యాజ్ఞచే రయముతో మతను॥ దూతగానిచ్చటకు భీతిలేకను
వచ్చె। దండించుటయెవ్వి తగినశిక్షనిరి॥వినిరావణ బ్రహ్మ విస్మయంబును
పొంది। కనులనిప్పులురాల కడుకోపగించి॥ వేగనెనుబదివేల వీరరక్కస
తతుల। బంపగావారంత పట్టుదలగాను॥ శూలముద్గరపరిఘ భీలంబులైయు
న్న। ఖరచక్రతోమర ఘనభిండివాల॥ మాదిగాగలదివ్య ఆయుధంబులు
బట్టి।అతిభయంకరమైన గతులనరుదెంచి॥మిడతలనలములోన బడురీతిదా
నవులు। ఆంజనేయుని కెదుట రంజనగనిలిచి॥ వుడురియునాకసము గడగ
డనువణకంగ। ఆయుధంబుదిప్పి అంగలార్పగను॥ వాలమునువానుమంతు
వడిగతాబెంచుమను। మర్కలు తెగిరాల చోగ్యముగదిప్పి।భీకరంబుగ పె

వనములో హనుమంతు గడబిడ.

ద్రోయాకారము దాల్చి। రణగుణధ్వని జేయ లంకయావత్తు। గడగడవణ
కంగ కడుభీతి కొందుచును। గల్లడిల్లిరిమిగుల దనుజులందరును॥ ఆధ్వనులు విన
గానే ఆకాశమున బారు। పక్షులన్నియు నేల బడిమృతులనొందె॥ కర్ణపుట
ములు పగిలె గగనంబుపైనుంచి। చుక్కలు తెగిరాలె దిక్కులన్నియును॥ పి
క్కటిల్లుచు వనాకై భీతిపాటిల్లగ। పంతమునః టుబలికే పవనతనయుండు॥
దశరథనందనులు దనదుసుగ్రీవుండు। నన్ను బంపగినవస్తి నన్నుతులుమీర
నేను రాముని దూత వానరనాయకుడ। నా పేరు హనుమంతు నయముగా విను
డు॥ శత్రుసంహారుండ చక్కగా వినరయ్య। నాతోటి యుద్ధముకు భీతిలేకొస్తే॥
కోటి రావణులైన గోళ్ళతో మీటింది। పట్టి కేచం బెదను గట్టిగా వినుడు॥ లంకా
వనమూలంబు రాళ్ళవర్షము చేత్తు ముంచేసియా పిదప మదిముతోడుతన॥ లం
కాపురంబెల్ల శంక లేకను గాల్చి। అసురులందరు మిగుల అద్భుతంబొంది॥
జూచుచునుండంగ సుదతి సీతను మొక్కి। వార్ధి దిలంఘించి వడిగ జను
తేర॥ రామచంద్రుని కడకు రయముతోడుతబోదు। వినుడు రక్కసులార వి
క్రమము నాదు॥ అనగా నెరక్కసులు అతికోపమును బొంది। ఆయుధంబుల
తోను హనుమంతుడాయ॥ వీక్షించి హనుమంతు విపరీతకోపముచ। తోరణ
స్తంభమును తీరుగా బెరికి॥ రక్కసులనందరిని తుక్కడలగొట్టుచును। పి
ట్టనింగికిని వ్రీతినోడుతను॥ పన్నగము చేనున్న పక్షిరాజము భంగి। కర
మున స్తంభంబు గ్రాలుచుండంగ॥ అంతరిక్షము కెగసి యాడి గెంతుచునుం
డ। కొందరు రాక్షసులు పొందియుద్భుతము॥ జూచుచునుండంగ జూడను
చుకొందరు। శూలములు మొదలైన చోద్యఖడ్గములు॥ పట్టుకొని బరువారి
కొట్టసాగుచునుండ। ఇంద్రుడసురులు మున్ను ఈప్సితముదీర॥ వజ్రాయుధ
ముతోటి వడిగ దంపిన రీతి। బరిమార్చియుందరిని పరమహర్షమున॥ దనుజులారా
వినుడు ఘనబలులు మీరెను। ఎందరుండినగాని సందియము లేక॥ వీరసుగ్రీ
వుండు విపుల సైన్యముతోడ। రాబోవుచున్నాడు లంకమీకేడ॥ రావణుం
డింకేడ రాక్షసులింకేడ। చేటుగాలముగూడె నేటికి మీకు॥ అనిబలుకు
చుండంగ విని రాక్షససేన। దిగ్భ్రమచె కొందరును దిక్కులకు బారె॥ కొంద
రు బెగులొంది తొందరబడుచుండ। కొంద రేమనకుండ కూర్చొనియుండ॥

రావణుడు వనమునకు జంబుమాలి నంపుట.

కొందరు రక్కసులు గోల పెట్టుచు బోయి। దశకంధరునితోడ విశదంబుగాను॥

వృత్తాంతమంతయును వివరించి దెలుపంగ। అధిక కోపమునొంది అసురేశ్వ
రుండు॥ వక్త్రముఖబలుండైన ప్రహస్తపుత్రుండు। జంబుమాలి నిలచి భం
క కోపమున॥ అతివేగమున నీవు అరుదెంచి వానరుని। బలిమాత్రతేగాని తిరిగి
రావలదు॥ అని రావణుడు పలుక అదను పవీరుండు, బాణములు చేబూని స్ప
ష్టముపోయి॥ పవనతనయునిజూసి పది బాణములు బూని, రెండు చేతులతో
నుచండతేజమున, వదలగా హనుమంతు వదనము మెరగబారె। మరి దెబ్బ
లచేత మిగుల నొవ్వంగ॥ అధిక కోపమునొంది ఆంజనేయుండు। కొండ
యొక్కటి పెరికి దండిగా విసర॥ దానవుండది జూచి తన బాణముల చేత। చూ
ర్ణంబుగావించె చోద్యంబుగాను॥ ఆంజనేయుండపుడు ఆ చెంతనున్న ట్రిసా
లవృక్షంబొకటి చక్కగా పెరికి విసరగా దానవుడు వెనవాల్గు బాణముల ద్రుం
చనా వృక్షమును తీవ్రగతితోడ॥ ఆపిదప దానవుడు అధిక కోపముతోడ। శి
రముపైనొక శరము చిమ్మించు గాను॥ పదిశరంబులతోను హృదయభాగము
నందు। ఐదు శరములతోను అతివింత గాను॥ భుజముల పైనపుడు స్ఫూర్తిగా
గొట్టంగ। అతికోపమును బొంది ఆంజనేయుండు॥ కాలాంతకునివలెను తూ
లుచును దానవుని పరిఘము చేగొట్టి పట్టువలగాను॥ శిరము కంఠము మరియు
చేతులును బాణములు। అశ్వంబులును రథము అంతలోపలను॥ చూర్ణంబుగా

జంబుమాలియొక్క కొమాళ్ళను బంపుట.

వింప చోద్యంబునొందుచును। మిగిలినరక్కసులు భాగులు చనుచుపోయి॥ వృ
త్తాంతమంతయును వివరించి దెలుపంగ। అతికోపమొందుచును అసురనా
థుండు॥ ఎలమికోడుత మంత్రి ఏడుగురు పుత్రులను। పంపగా వారపుడు పై
నంబులగుచు॥ కమనీయ్యామణి ఖచిత కాంచన బాణములు। చక్రములు రక్క
స చయములను వెంట॥ దీసుకొని గంభీర దివ్యబలములతోడ। హనుమంతు
పైడాసి హస్తసేకుండ॥ బాణవర్షంబులను తొరగా గురియించ। వీర హను
మంతుండు ధీరుడై నిలచి॥ దానవులు బాణములు తప్పించుకొని వేగ। సైన్య
మందరిబట్టి చక్కగా కొట్టి॥ ముష్టిహతముల చేత మోదుచును కొందరిని।
హస్తముల కొందరిని హతముగావించి॥ భుజదండముల చేత బొత్తిగా కొం
దరిని చండాడి చండాడి కొండలను బాది॥ గోళ్ళచేతను జీరి కొందరిని తెగ
టార్చి గుర్రములు రథములను గుండగావించి॥ చిత్రయుద్ధము చేసి చిందు
లనుగావించి। దానవులనందరిని తగిలి వెనువెంట। బలిమాత్ర హనుమంతు
భాసిల్లుచుండంగ। హతశేషులైయున్న అసురులతివేగ। [illegible]

ను వాలికిఁ జెప్పఁ జేరి। వార్తలు దెలుపంగ భయమునొందుచును। ప్రఘసవి
రూపాక్ష భాసకర్ణ యుపాల। దుర్ధర ముఖ్యులైన దొడ్డబలులైన। సేనాధిప
తులను సత్వరము బిలపించి। వారితో డుత బలికె తిరుగా నటుల॥ మున్ను వాలి
జాంబవుడు ఘనుడు సుగ్రీవుండు। అంగదుడు మొదలైన అధిక బలులైన॥ క
పిరాజ శేఖరులు గలరు నే వినుచుందు। గాని యే లోకమున గలరె యిటువం

హనుమంతుని బలమునకు రావణుడు బెగులుట.

ద్వి॥ వార్ధి దాటంగ అధిక మౌ పౌరుషము। గలిగిన మర్కటము కడు వింత యగును॥ వానికి సైనికపికి వీరబల విక్రమము। కామరూపము మరియు గగనతలమందు। సంచారము మృగుల నంచితోత్సాహంబు। గలవృద్ధి తెం బగును ఘనులార వినుడు॥ ఇదిగాక సింధువు నుగ్గ్రవారి నతరింప। తపము ఆచరింపుమను తపఃఫలము వలన॥ కల్పించియున్నట్టి కడు భయంకరమైన। భూతములు దిశాబాలు భూతేమి జేసా॥ లేక సురలును మునులు కాకిలను బొంగుచును। నన్ను సాధించుటకు సన్న గానిపుడు॥ కల్పించియున్నట్టి మృగ తతిక రాకృతులు। నరుల మునున్నట్టి వనచరుండే మో॥ కాక బో లేవిను నాకాధిపతి నాకు। నోడిబంపినవాడో కీడు సేయుటకు॥ అందుకు నాకేమి అనుమానమిక లేదు। వనచరుని బట్టుకొని ఘనులార తెండి॥ అమరేంద్రుడైనాను అగజాలడు మీకు। వినవిని మీరు వానరుడు గాను॥ ఎంచకుడగ వేగ మంచి యుద్ధము చే। ఘన సైన్యతో బూరు వనచరుని బట్టి॥ తెమ్మని బలుక గని నమ్రతం బుచునంత। మంచిదని బలుకు మను మహిమలలరంగ॥ గిధముఖను గజముఖను గంభీరైన సగురులు। అధిక బలులై యున్న అనుచరులును॥ ఘనతలెత్తాన సాట్ట గిదకిండి పాలంబు। చక్రంబు మేలైన సాయకంబులును॥ పెలను దిసికొం వేగంబు జనుచరి। భానుమ చందమున భాసిల్లుచుండి॥ తోరణాంతమునందు తీరుగానున్నట్టి। మారుతాత్మజుని వానుపీక్షించి॥ దిక్కులన్నియు మిన్నుల పిక్కటిల్లు చందమున॥ వనచరునిపై బాణవర్షము గురుప॥ అంజనీతనయుండు అధిక రోషమ్మొందుచును। చంచచంగున దాటి నింగిపైకెగసెను॥ దర్ధరుండగువాడు దూతంబుగా లేచి। అంబరముపైకెగసి హనుమంతు గలసి॥ యోగయుద్ధము సేయ కోపదీ హనుమంతు। ప్రాణి తా పౌరుకటిని పూర్తిగా తిరస్కి॥ యూగి గొట్టగి వాడు నేలబడి మృతినొందె। యూ

దుర్ధరయు పాశాదులు చచ్చుట.

పాత్తూడును విరూపాక్షులు భయములును। సింగికిసి బరువారి నిండుగా బాణము

ద్రు॥ హనుమంతు పైకేసి హద్దుకేకుండ ॥ కొట్టుచుండగ నొచ్చి కోపించి హ
నుమంతు, ఉగ్రుడై ధరపైకి నురికి గెంతుచును॥ సాలవృక్షము పెరికి సర్వ
రముగా నెగిరి। అంబరము పైకేగి ఆరక్కసులను॥ జంపి యూపిమ్మటను సర్వ
సేనను గొట్టి॥ గుర్రములు రథములను గుంపగా విరిచి॥ తోరణాగ్రమునందు
తీరుగాను డాంగ। హతశేషులై యున్న యా నరబృందములు॥ దశకంఠుని
దరికి తొట్రుపడి వచ్చి। పడ్డ మానము దెలుప వాంకి భయము నొంది॥ అవుడు
తనసుతునైన అక్షయు సవీక్షించి। తండ్రి శిఖానంబాగి దగ్గరకు బోయి॥ దం
డ ప్రణామంబు లెగనాచరింపుచును ఆజ్ఞ నిమ్మని బలుక అసురేశ్వరుండు॥
మర్కటాధము బట్టి మంటలోపల గల్పి శరగిరపు నిబంగి బాగు బాగనుచు॥
చతురంగ బలములను జతకూర్చి కొనిపోర ధటులు ఘుమాలుతోను పైనమై
లేచి॥ గదఖడ్గచక్రములు కరములను ధరియించి సింహనాదంబులను జేయు
చును వేగ॥ భేరిమృదంగాది భూరివాయిద్యములు। శంఖనాదంబులును చ
క్కగా మోయ॥ పైపై యుద్ధమునకు పట్టుదలతో బోవ। తోరణాగ్రము
నందు వీర్యుడై చెలంగి॥ కాలాగ్ని రుద్రుడై గర్జిలుచునున్నట్టి। వీరహనుమం
తుందు వీక్షించి మిగుల॥ ఆశ్చర్యసంభ్రమము అక్షయుడు పొందుచును। హ
నుమంతు వేగంబు పెనుపరాక్రమము॥ కని పెట్రేగుండగ ఘనుడు హనుమం
తుండు, లేశమైనా భయము లేక వంతటను॥ మధ్యాహ్న సమయమున మా
ర్తాండు చందమున। వెలుగుచునున్నట్టి వీరహనుమంతు ॥ పైని అక్షయుడ

అక్షయుని యుద్ధము

వుడు పట్టుదలతో మూడు। బాణముల చే హనుమ ఫాలమున గొట్టె॥ అపుడప
నక్షయుని అమోఘ బాణమును। త్రిప్పుచు హనుమంతు ఘీంకరించుచు నవ్వు
డ॥ రణము సల్పుచునుండ వాంకె భూధరమెల్ల వాన్ని కులుగిలిగె మరి బా
ణములు దూరె॥ సూర్యుని తేజంబు నృశ్యవెలవెల బోయె కులగిరులన్నియు
ను గూలిసట్లాయె॥ చుక్కలు తెగిరాలె చోద్యంబుగా నప్పుడు, ఉల్కాపా
తంబులు ఒత్తుగా దూలె॥ నింగి మ్రోయుచునుండె సిగ్గు భూతములన్ని । ఆ
న్ని దిక్కులనిండె అంధకారములు ॥ అసమయమందునను అక్షయకుమా
రుండు। బాణముల చే హనుమ ఫాలమున గొట్టె। ఆ దెబ్బకు హనుమ అతి
కోపమును బొందె। కళ్ళ నిప్పులు రాల్చి పెళ్ళున నిలేచి, గట్టిగా నరుదెంగ క
ల్పాంతమును భంగి। దిక్కులన్నియు వణకి పిక్కటిల్లనుగ॥ ఆత్యుగ్రుడై కే
.గి వంబరంబున కెగయు। అద్భుతగతి తోప అక్షయుడు గూడ॥ ఆకసంబున

లేగసి హనుమంతుపైదాసి। ఘోరశరవర్గమును భీకమనిగురిపి॥ ఎదలె
రిపి శేయుండ పడగొట్టగా హనుమ। అక్షయునిబలమునకు ఆశ్చర్యమొందె॥ అ
క్షయునితీక్షణము అగనిభుజసత్వమును। అగనిసామర్థ్యమును హనుమంతు
డాడ్చి అక్షయుడుబాలుడని అనకూడదని తెలచి। సురలునసురులు గూడ
కొరగాంచిరి॥ బలవర్ణాశ్రమములకు పటుసంగ్రామముకు। యుద్ధనైపుణ్యా
తకు నుత్సాహమునకు॥ అనుచుహనుమంతుండు అగ్నిశాణములు చాల్చి। అం
తించియుంచ చరువు పొందముగ జరువ॥ అక్షయునిఘనరథము నిర్తూణముగుం
డాయె। నామధరపైగూలె సర్వాంగములనెను॥ పిమ్మటనక్షయుడు తెమ్మదే
తుమతిరిగి। ఖడ్గంబుచేబూని గగనతలమునకు॥ వీరకౌశల్యముడగుచు వింత
గాజనుదేరి। హనుమంతునిపైదాసి అట్టహాసంబు॥ గావించియుద్ధమును గవ
యుచునుండంగ। ఉగ్రుడైహనుమంతుడుత్సాహమునను॥ అక్షయునివీక్షిం
చి పక్షేంద్రుడురగమును। పట్టిచెండినరీతి పవనతనయుండు॥ అక్షయునిక
ర కాళ్ళు పీకతోకలుగట్టి పుడమిపైకేతెంచి కనువింతగాను॥ చేబట్టితో
డలవుడు శిరిచింపాలు జేసి। వేళ్ళ తోకీళ్ళన్న విరిచివేయుచును॥ ఎముకల
న్నియుగూడ యేర్పాటుగా జేసి। భుజములను విరిచికేసి భూర్ణకోపమునను॥ బు
ర్రిబద్దలుగొట్టి భూమిపైబడవేసి। మట్టిమల్లాడ్చేసి మంటగల్పేసి॥ తనను
వీక్షించుచును ధరణిజనులందరును। గురువులుయక్షులును ఘనభూతతతు
లు। సురలుమునిబృందములు చోద్యభయమునొంద। ఘోరణంబునకే
గె మారుతాత్మజుడు॥ హనుమంతుడక్షయుని హతముజేసినవార్త। విని రా
వణాబ్రహ్మ విపరీతముబొందె॥ నేలబడిదొర్లుచును చాలగాదుఃఖించి। మరి
కొంతసేపటికి మతిదిట్టపరచి॥

ఇంద్రజిత్తుని యుద్ధము.

ఇంద్రజిత్తునుజూచి హితవుతోడనుబిలచి। పల్కెనిట్లందమున పట్టుదలతో
టి॥ అస్త్రవిద్యలయందు అతిశ్రేష్ఠుడవునీవు। అన్నిరీతులు గలవు అవనిలో
నీకు॥ బ్రహ్మదేవునివన్ని వరములుగావించి। బాణములనెనుపకు వర
మమోఘమును॥ ఘనబలుండవునీవు కార్యశీలుడవు। శత్రుభీకరుడవు
సర్వజ్ఞమూర్తి॥ అన్నిసుగుణంబులు నన్నింపునీవు। మాకులోకం
బులను చూపగానెచట॥ నిన్నుగోలిన బంటు యెన్నిచెప్పినగాని। నీకును
మాన్యతకని లేదుమరి లేదు॥ ఇదిగాక జెప్పెదను హితవుగావినుముదాత। జ
గద్దేవునిపుత్రుడు జంబుమాలియును॥ అతిపీనుడై యుండ అక్షయకుమారుండు॥

తిశేనిబలులై నమిగతరక్కసులు॥ తో యువానరు చేతబొలసి రాశ్చర్యముగా
జరిమొన్నరైనను మార్కటము చేత॥ చంపబడుటకు గెమి సందేహముగ లేదు॥
-కంటిబలశాలి నిజముగా ఘువిని॥ లేఖగాపునకు నేపు పైనంబనుచు॥ జ
ను శేర [illegible] నయని జంపి వేగమున॥ జగమును పొందుచును జగముల్లమెచ్చం
గ, జను దేరి [illegible] బలుగ॥ ఇ । దశాస్త్ర దపుము హి [illegible] నసుం
[illegible] ముతను । [illegible] ములు [illegible]
యు' బ్లి । [illegible] మోదము [illegible] ॥ జయము పొందును
టంచు పిరికును కోపించి [illegible] లుస్థామమువాని వెళ్ళుమా బలిక॥ అతి
భీకరంబైన ఆననంబులు మరియు కామగమనంబులును గలిగివిలసిల్లు అశ్వ
ములుబూనించి ఆరథముపై నెక్కి రవిచందమున వెలసె రావణసుతుండు॥
ధనాధనాధ్వనులతో తిన ముల్లై [illegible] మిరియు చుసాంద్రగ మోదంబుతో
డ॥ ధనుష్టాంకారములు తిని జేయుచుండగ, ఘాతగావణాకగ తరలెవడిసిం
ద్రజిత్తు॥ ఆనాదములు వినుచు [illegible] సింహనాదంబులను జేసి నరనా
థట టు॥ అప్రశింద్ర [illegible] పము [illegible] కపినాయకుపైని గవ
[illegible] చెలగ నుడసిద్ధులు [illegible] ఘనమాసిబృందములు
గగనమునను॥ దిక్కులన్ని యుగ్గ కె దిరిగెను విహంగములు॥ వాపోయె
మృగములును పసుధ గన్పించె ॥ సమరమంగళ్ళు యను హాహానధీనులనొ॥
బద్ధవైరులు మిగుల బలవీరవరులు ॥ అయిన హనుమంతుండు ఆరావణు
నిసుతుడు॥ గలసియుద్ధమునందు ఘనతరముగాను॥ యింద్రజిత్తుమరియును
ర చంద్రింతునలెవాడు॥ తలపడుచుయుద్ధమును ధైర్యము లుమూర॥ వనచ
రునిపైడాసి వడిని ఇంద్రజిత్తుండు॥ దారుణ బాణములు ఘోరుమునిసియ॥ బాణ
ములువారించి పవమానతనయుండు॥ అంబరంబున కెగియ నంతలోపలను॥
రక్తిగా బాణములు రాఘవుల దూతపై॥ అతిశీఘ్రముగ వేసె నంధకారముగ॥
పటువాప, గనుచాల బాణంబులను దొడగి॥ శరపంజరముగ జైగరుచరు నై
ని॥ శరపంజరమున మడు వరచిలుక చందమున॥ తప్పించుకొని పవన తనయుం
డు మెలగి॥ అరిదిగా శరజాల మవుడుదునుమాడుచును॥ గగనచరుడై మెలగె
ఘురుడు హనుమంతు॥ ఇట్లు వారిరువురును ఎరుగ కనుత మ బలము, మచ్చరము
చేవారు హెం చ్చగా బోరు॥ నమయంబులోపలను సర్వలుండై యొప్పు॥ ఇంద్ర
జిత్తుండేయు నెత తెరిపిలేక॥ బాణంబులన్నియును బల్గొప్పవయినాను॥ తన
చమత్కారమున తప్పించుకొనుచు॥ అతివిచిత్రముగాను అంతరాళమునను॥

చు, తిరుగుచున్నట్టి తరుచగనిజూచి। హనుమంతుబలమునకు అరుదం
దుచునునింద్రజిత్తుండుమదిలోన చింతించెనిటుల॥ హాహా రాదులకైన వల
విగాని దుండుఁడనుచు బ్రహ్మాస్త్రంబు తనుచేతఁబట్టి॥ పవనతనయునిపై ని వి
డువుననువదలంగ। అగ్నిమంటలు ధగధగని సూకనముగ ప్వెలి॥ అసురులందరు జూ
చి ఆశ్చర్యపడుచుండ। పవనతనయునిబట్టి బంధించినావె॥ సూర్యబింబమురీతి
చోద్యముగ హనుమంతు,నిశ్చేష్టితుండగుచు నేలపై కూలె॥ తెప్పరిలియాపి
దప తెలిసికొనిహనుమంతు॥ బ్రహ్మాస్త్రబంధంబు బ్రహ్మ మునుతనకుయి
చ్చినవరమహిమచే నెచ్చగా దెలియుచును। బ్రహ్మేంద్రమారుతుల ప్రాపు
నాకుండ॥ యీయస్త్రబంధంబు యేపాటిదనుచు॥ ఆత్మలో దలచుచును
అతిభక్తితోను॥ బ్రహ్మాస్త్రమంత్రంబు పఠనంబుగావించి, బంధవిముక్తు
డై బరగుచునుహనుమ॥ ఆజ్ఞానుజ్ఞలవలన అసురలచేజిక్కి। రావణునిస
న్నిధికి పోవనెంచి॥ అతికోప మొందుచును అసురబృందములెల్ల। పవనత
నయునిబట్టి భద్రంబుగాను॥ మోకులచే గట్టి శాఖలవలెగవసి। మొట్టుచును
పొడుచుచును తిట్టుచును పిలిచి॥ రావణుని సన్నిధికి రాక్షసులుగొనిపోవు।
సమయంబులోపలను సర్వలోకైన॥ అంజనీతనయుండు అసురేంద్రదర్శ
నము। సల్పుటకైమిగుల సంతోషమునను॥ అసురులు తననెంత విసిగించినా
గాని। యేమియెరుగనిరీతి మోముపై కెత్తి॥ కళ్ళనద్రిప్పుచును పళ్ళుగిలిం
చుచును, మిటకరింపుచు గుడ్లు మీదుచూచుచును॥ గోళ్ళచే పక్కలను
గోరిబక్కుగుకొనుచు। వానర చేష్టలను వాలాయముగను॥ జేయుచునుండం
గ చేపట్టిదానవులు। దశకంఠుదాపునకు త్వరగగొనిపోయి॥ నిలబెట్టిదాన
వులు నెత్తిపై మొట్టుచును। పలుదెరంగులమిగుల బాధింపుచుండ॥ మిగు
ల భయపడినట్టుమిష జేసిహనుమంతు। ఊరకనుండంగ ఉగ్రుడైనట్టి॥ ఇం
ద్రశత్రుండపుడు యింగితుడు కాబట్టి। బ్రహ్మాస్త్రబంధంబు బాగుగావద
లి॥ అంజనీతనయుండు హాయిమనియున్నట్టు। దెలసుకొనిమదిలోను తెంపులే
నట్టి॥ ఆశ్చర్యమొకతట్టు అతిబిడియమొకతట్టు। అతిదుఃఖమొకతట్టు అతి
నిహ్వాదమున॥ బాధింపుచుండంగ పవమానసుతుజూచి। అతికోపమునుబొం
ది అసురేశ్వరుండు॥ రత్నచిత్రితమగుచు రంగైనబంగారు। ఆస్థానమంట

అంజనేయులు రావణుని మెచ్చుట.

పము నందుచెలగుచును॥ ప్రహస్తముదలైన ప్రముఖులమధ్యమున। దే
వతలలోపలను దేవేంద్రురీతి॥ కోటిసూర్యులవలెను గొప్పగా వెలుగుచు

నుఁ కూర్చొనియుండఁగ కూర్మితోడుతను॥ మారుతాతనయుండు శేరిజూచి
చువాని తనమనసులోపలను తలపోసెనిట్టుల॥ యీదివ్య తేజంబు యీరూ
పురేఖలును యీవిలాసము మంచి నిచ్చలదనము॥ యీధైర్య శౌర్యము
లు యీసాహసముబలము యీదేహలావణ్య మీయుదారతయు॥ మూ
డులోకములందు చూడబోమెన్నడును। గాసిదనుజాధిపుఁడు దనుపాలకుం
డు॥ కాకుంటెనసుపీడు నాకాధిపత్యము దీవెందున్నసుసకల దేవబృందము
తో॥ అధిపతిగానుండు అన్నిలోకంబులకును। యీసచ్చరితము తాను యేలుటకు
తగును॥ అనుచు హనుమంతుండు తనమానసులోపలను తలంచుచునుండఁ
గ నసురేశ్వరుండు॥ కళ్ళెఱ్ఱగాజేసి కడుకోపముందుచును। పరిహాస్యవి
నుచుండ సాహసుండైన॥ దశకంఠధరుడు మిగుల గంభీరముననొందుచును। వ
ల్కె నీచందమున పవనతనయునితో॥ యెవరు నిను బంపించె యీచోటున
కునేడు। వనమేలబెరికితివి భయముమీఱ॥ కింకరులందరిబట్టి ధ్వనిమిచెండా
డితివి। శంకేమియును లేక వంకివనచరుఁడ॥ అని రావణుండిటుల ఆశ్చర్య
పడుచుండ। పవనతనయునితోటి పరిహాస్యబలికె॥ నీతేజము వీక్షించి నీవు
వనచరుడనుచు। అనుటకవకాశంబు కనపడకున్నది॥ నీవువచ్చినపనిని నిజ
ముగాదెలుపుము। నిముషంబులోపలను నిన్నువిడిపింతు॥ నిన్నుదూతనుజేసి
పన్నుగానింద్రుండో। వరుణదేవుడో శౌర నలకుబేరుండో॥ దైత్యవరుడో తే
క తగినబలశాలైన। యేదివ్యపురుషుండో యిచ్చటకు నిన్ను। బంపిన వైనం
బు సంపూర్ణముగనీవు। వివరించిదెల్పినను వేగవిడిపింతు॥ అని ప్రహస్తుడు
బలుక సతినితో హనుమంతు। దెల్పె నీచందమున ధీరతలుమీఱ॥ నాపేరుహ
నుమంతు నాతండ్రి పవనుండు। నేను రాముని దూత నేత సుగ్రీవు॥ మంత్రినై
యున్నాను తంత్రమేమియులేదు। జానకిని వెదకుటకు నేనువచ్చితిని॥ దశకం
ఠు దర్శనము తక్కినమార్గముల। దొరకదనివనము మెల్ల పెరికి యీగతిని॥ బ్ర
హ్మవరమును బట్టి బ్రహ్మాస్త్రముకు నేను। దొరకి దశకంధరుని దొడ్డరూపం
బు॥ చూడవేడుకతోడ సూటిగానీగతి। రాక్షసుల చేఁజిక్కి దీక్షనిటువస్తి॥

అంజనేయులు రావణునితో సంభాషించుట.

అని రావణుని జూచి హనుమంతుడీరీతి। బలికె లేశంబైన భయములేకుండ॥
నీకు సోదరుడైన నృపుడు సుగ్రీవుండు। ధరణీపాలకుండైన దశరథాత్మజుడు॥ ని
న్ను కుశలంబడిగి నిను బుద్ధులు గరప। నన్నుబంపిరివారు పన్నుగానిటకు॥ ఇ
గాదిక జెప్పెదను హితవుతోడుత వినుము। దశరథనందనుడు తండ్రి యాజ్ఞ

లను। నైగొనుచునదవులకు ఘనుడైనలక్ష్మణుని। వెలదిజానకిగూడ వెంట
బెట్టుకొని ॥ దండకారణ్యమున దనరుచును వేగమున। ఖరదూషణులబట్టి
ఖండించిపిదప॥ సీతనుగోల్పోయి శ్రీరామచంద్రుండు। సౌమిత్రితోగలసి
నటవివెదకుచును॥ ఋష్యమూకముజేరి యాధిగాసుగ్రీవు। చెలిమిసంపాదించి
చలముబూనుచును॥ వాలినిదునుమాడి వానిరాజ్యంబెల్ల। సుగ్రీవునకుపొం
దనుకువుగానొసగి॥ పట్టంబుగట్టుచును పావనిజానకిని। అన్వేషణముకొ
రకు అన్నిదిక్కులకు॥ సుగ్రీవుడానతిసి శూరులైవలిగేటి। కపికోటులను
బంపి కడపటనునన్ను॥ రాముడునుసుగ్రీవు రయమునను బంపంగ। అర్ణవం
బునుదాటి అవలీలగాను॥ లంకలోపలజొచ్చి పంకజాక్షినినేను। గనుగొం
టినాశోక వనమధ్యమందు। బుద్ధిమంతుడవగుచు భూపుత్రినిశ్శీల। చెరదె
చ్చితివినీవు చేటుమూడంగ। పాపమునకొడిగట్టి పరమపావనియైన। సీతసీ
తందమున పిరులుజెరువుకొని॥ వెచ్చులదిగర్వమే తెలివిలేకుండంగ। భూ
రిదుఃఖంబులను పొందెదవునీవు ॥ పూర్వముసిరియొక్క భుజదర్పమణచిన।
శివునిచాపముద్రుంచి చిందుగావించి॥ వాలంబుచేనిన్ను వడిగబంధించిన।
వాలినొకబాణమున గూలంగవేసి ॥ బలుడవైయున్ననిను బంధికానంగా
బెట్టి॥ ఖయిదుజేసినయట్టి గార్తవీర్యునను। పత్రిఖండించిన పరశురాముని
రౌక్క గర్వపరిహారంబు గావించినట్టి॥ కానిరాక్షసులైన ఖరదూషణాదు
లను। ఖండించిబరిమార్చి ఘనతకెక్కుచును॥ బలశాలియునుమరియు పటు
తరసమర్ధుండు। బాణవిద్యలయందు ప్రబలుడైయున్న॥ ఆరామచంద్రునికి
అపకారమునుజేయు। హాహారాదులకైన అల్రబహ్మకైన॥ అతనిఘనబా
ణముల హతులుగాకనువారు। బ్రతుకశక్యముగాదు బాగుగాసమ్ము॥ రా
మునిబాణములు లక్ష్యంబుగాబోయి। మంటలుమండుచును మింటనంటు
చును॥ నీకరంబులునురము నీకంఠముఖములను।నీమస్తకముమరియు నీదుకీ
ర్తిన్ని॥ ద్రుంచినినువధియించు ధీరత్వమునుజూపి। అష్టమిషయు లేదు అన్ని
లోకముల॥ ఇదిగాకలక్ష్మణుడు ఎదురుకొనిబాణములు। సంధించివిడచిన
ను సర్వలోకములు। మండిపోవుటగాక మత్తగజయశ్వములు। రధములు
సైన్యంబు రయమునను నీవు। లంకసహితముగాను శంకలేకనుకాలి। నిము
షంబులోపలను నీటిలోగలయు॥ వెయిమాటలేటికిని వినుమురావణబ్రహ్మ।
నీలంకసహితంబు నిన్నుబట్టుకొని ॥ నిర్ధూమధామంబు నిముషంబులోపల
ను। చేయుటకునేజాలు శీఘ్రంబుగాను॥ సుగ్రీవుమొదలైన శూరకపిబృం

కములు॥ కెదుట శ్రీరాఘవులు ఏర్పాటుగాను॥ నిన్నుగం పెనవనుచు వస్త్ర
గాళపథంబు॥ గావించినందునను భావమున నేను॥ శ్రీరామకార్యమును శి
రమందుధరియించి॥ ఊరకుంటినినేను ఉచితమార్గమున॥ లేక పోతేనిదు ప
క పక్షముకొరకు॥ అంతకునిపురమునకు అతిసూక్ష్మగతిని॥ పంపుటదినాకెం
త పాపాత్ముడా వినుము। మరియొక రహస్యంపు మాటయునుగలదు॥ అమ
రులును అసురులును అలయక్షకిన్నరలు। గంధర్వులును మొదలు కడను దే
వతలు॥ నినుజంపరాదనుచు నీకేజసంభవుడు। వరములిచ్చినమాట కరము
నిక్కంబు॥ గానినరవానరుల కరములచే నీవు॥ చావక పోరాదు చక్కగానె
రుగు॥ గనుక ఘనరాముండు మనుజుండు ఘనుడైన। సుగ్రీవువానరుడు సూ
టిగావినుము॥ వారిపై పురునునిన్ను వధియింతురగదినిజము। మనము ననమ్మ
మీ దనుజాధముండ॥ గాపుననిపుడైన ఘనరామచంద్రునికి। జానకినర్పిం
చి జగము మెచ్చంగ॥ శరణంబుగాని బలికి శంకేమియును లేక। లంకనేలుము
నీవు రావణబ్రహ్మ॥ అనిహనుమ బల్కంగ అసురేశ్వరుడు మిగుల। ఆగ్ర
హంబును బొంది అగ్నిగాల్చుచును॥ మర్కటంబును బట్టి మడియ జేయుడటం

హనుమంతుని చంపకూడదని విభీషణుడు పలుకుట.

చు॥ ఆజ్ఞలొసగు మనుండ నంతలోపలను॥ తమ్ముడు విభీషణుడు త్వరితం
బుగావచ్చి॥ పలికె నీ చందమున పట్టుదలగాను॥ అన్న రావణబ్రహ్మ విన్న
గావినవయ్య॥ మర్కటుని జంపుటకు మన నీతులగలిగె॥ అతడు నీకోపముకు
ఆగుటదియేరీతి॥ అతడగ్ని దేవుడా అల్లవరుణుండ॥ అతడింద్రుడా లేక నల
కేశుడా లేక॥ వాయుదేవుండా వాని జానను హా॥ ఎన్ని చెడుమాటలను ని
న్నాడినాగాని॥ అతనిజంపుట నీకు నర్హంబుగాదు॥ దూతలను వధియింప పా
తకముగావునను॥ తగుమాత్రముగ దేహదండనయె చాలు॥ ఆ నీతికోవిదులు
అందముగ బల్కెదరు॥ గనుక శాంతముజేయు ఘనుడనాయన్న॥ అనుజుని
మాటలను ఆదరముతో వినుచు॥ దశకంఠుడీరీతి దనుజులతో బలికె॥ వనచ
రాళులకెల్ల వాలమందున్న ప్రీతి॥ గనుకనీతని తోక గాల్చిమీరంత॥ పట్నం
బులోనుండు ప్రతివీధిలోపలను॥ కలియద్రిప్పుచు రండి చలముతోనీసి॥ అని
రావణుడు బలుక దనుజులందరుగూడి॥ నూలుబట్టలు దెచ్చి నూనెలోముం

హనుమ లంకను గాల్చుట.

చి॥ అదివరకు హనుమంతు హద్దులేకుండంగ॥ పెంచినవాలమును వంచిపట్టు
కొని॥ కొట్టమొదటినుంచి బట్టలన్నియు జుట్టి అనలంబు ముట్టించి అమితక

గనాది॥ జ్వాలలనుగావింప జవమునాపంచుచును । మంటలునుపొగలెల్ల
మింటనంటుచును॥ ఉన్న సమయములోన ఉత్సాహమొందుచును। అంజనీ
తనయుండు అతి వింతగాను ॥ వాలంబు ద్రిప్పుచును భీలంబుగానగ్ని।
కీలములను రాల్చంగ కడుభయము నొంది ॥ హాచిత్రమని బలికి అసుర
బృందములెల్ల । హనుమ నీక్షింపుచును ఆశ్చర్యముగను ॥ ఢంకాలుభే
రీలు దగినమృదంగాలు శంఖములుకాహళులు ఝాంకారగతిని॥ మ్రో
యుచునుండంగ హాహాయనుచు కేకలను। మాయరక్కసులపుడు వేయు
చుండంగ॥ హనుమంతువాలంబు పెనుప్రళయకాలాగ్నితోడ।మండుచునుండం
గ చండగతితోడ॥ కొందరుదానవులు శోకంబుదీరంగ।సీతసన్నిధికేగి వా
తాత్మజునకు॥ వాలమును ముట్టించి వడిగ పురవీధులను। ద్రిప్పుచునునా
రు తీవ్రంబుగాను॥ అనిచెప్పగాసీత అతివిచారమునొంది। అగ్నిదేవునిగూ
ర్చి అతిభక్తితోను॥ ప్రార్థనలుగావించి పవనతనయునియందు। కృపజూపు
మనిబలుక కూర్మితోనగ్ని॥ ఎంతమండినగాని హిమముపలెహనుమంతు।
తనువు చల్లగా తగలసాగెనుగ ॥ అపుడు హనుమంతుండు ఆశ్చర్యము
నొంది । తనమనసులోపలను దలచెనీరీతి ॥ చక్కగాశ్రీరామ సామర్థ్య
మును బట్టో। భూపుత్రికారుణ్య భూరిసాంత్వనను॥ గాక పవనునియొక్క క
డునహాయమువలనో। అగ్నిదేవుడునన్ను అంటకున్నాడు॥అనుచుహనుమం
తుడు అధికసంతసమొందె। ఆదానవులుగట్టి నన్నిపగ్గములు॥ అవలీలగా
ద్రెంచి ఆర్చుచును గెంతుచును। అంజనీతనయుండు అతివేగమునను॥ గొప్ప
పొడవైయున్న గోపురాగ్రమునందు।వ్రాలితనగాత్రమును వడిగ తగ్గించి॥
సూక్ష్మరూపమును దాల్చి చోద్యముగరక్కసులు । తనశరీరమునందు కట్టం
బుగాను॥ కట్టినపగ్గములు చట్టునను విప్పేసి। పర్వతాకారుడై ప్రజ్వలింపు
చును॥ వాలాగ్రమందునను జ్వాలలన్ని మిణుగురులమండుచునుండంగ చం
డతేజమున॥ లఘువులుచేయుచును లంకపైబడుచు। ఘనగోపురముల
న్ని గాల్చుచుండంగ॥ భూమియాకాశములు పొగలుమంటలచేత।నిండిమె
ఱుపులై నింగినంటుచును॥ గచ్చుగనబంగారు రత్నసౌధంబులును। మణి
నిర్మితంబైన మంటపంబులును ॥ అశ్వశాలలు మరియు అందమైయొప్పెడి।
కనకగజశాలలును చిత్రశాలలతోటలు॥ ఆయుధాశాలలును అలరుచునుండే
పానశాలలుమరియు పాకశాలలును॥ గాల్చుచును హనుమంతు కాలరు
ద్రుండగుచు। యింటింటిపై దాల్చి మంటచయములను॥ప్రీతితోడుత గాల్చ

పిడుగులవలెనిండ్లు। ధ్వనులు శ్రేయుచుగూలె ధరణిపై నపుడు ॥ కడుభయం
కరగతిని గగనంబుభూమియును। అగ్నిమంటలుగప్పి ఆశ్చర్యముగను। తె
రిపిలేకుండంగ తెగమండుచుండంగ। దశకంఠుని కొడుప దనుజులందరు
ను॥ అధికమైమంటలటి అగ్నిజ్వాలలుజూచి। మిగులదుఃఖమునొంది నగరు
లోపలను॥ నిలువజాలక సేగ వెలుపలకు గొలెంచి। తమకేమిగతియనుచు
తల్లడిలుచుండ॥ కొందరుఘనఘనము సంపళ్ళ చేదారి। కనబడక వీధులను
ఘనపొగలుగ్రమ్మ॥ వ్రాపిరపాలుపడను చావుగా మృతులైరి। బాలవృద్ధు
లుమిగులభయమునొందుచును॥ ఒంటిగాగుంపు చేతులనుదండిగాబట్టుకొని।ఇం
డ్లనువిడుచుచును ఒళ్ళుదెలియకను॥ వెలపలకుజనుదేరి పాలవశనుపొగసె
గల। అంగణంబుల మాధ్య హాతముకాబడిరి॥ మద్యపానముచేత మైమరచి
పతిసతులు।క్రీడాంతమునయలసి కూడినిద్రింప॥మంచముల పైనుండి మం
టలచేగాలి। బచ్చిబూడిదెగలసి రచ్చరవుగాను॥ కొందసురరక్కసులు తొం
దరనుబడి వేగ। సొమ్ములకాసించి కొమ్ములమోదుచును॥ ఇండ్లలోపలజొ
చ్చి యేడ్చిమొరబెట్టుచును। అగ్నిమంటలచేత హతులైరి వేగ॥కొప్పులను
విడిపోయి కొందరుదానవులు। మరికొందరునుయొడలు మరచిభయమొం
ది॥ కట్టుబట్టలయందు జ్ఞాపకంబులులేక। కొందరుదానవులు సందుసందు
లకు॥ బరువారిమార్గములు గురిదెలియజాలకను॥ అనలంబుపాలైరి పెను
దుఃఖముననుః॥ ఈరీతిగాలంక ఎడతెరిపిలేకుండ। మండికాలుచునుండె చం
డదీప్తులను॥ అగ్నిజ్వాలలుదగిలి అశ్వంబులునుమడిసె। కరులునేలనుగూ
లె గిరులచందమున॥ పక్షులు తెగకాలి పారావతంబులును। చిలుకలును
హంసలును చిందులైజచ్చె॥ నెమలిబృంగములెల్ల నమసెను పెనువేసను।తే
రులునుయంత్రములు చూర్ణమైపోయె॥ ఆయుధములన్నియును అగ్నిపా
లైపోయె। ధాన్యరాసులుమండి దగ్ధమైపోయె॥ వజ్రవైడూర్యములు వర
నీలములుమరియు। పవడంబులునుదివ్య పద్మరాగములు॥ మొదలైనరత్న
ములు మొత్తంబులై గాలి। చూర్ణమైచెడిపోయె చోద్యంబుగాను॥ గోపు
రహర్మ్యములు గూలెనుధరపైని। బంగారుకుడ్యములు రంగుగాకరిగె॥జం
డాలుగొడుగులును మండిభస్మంబాయె। ధనముండుకొట్లన్ని తగలబడిపో
యె॥ ఈరీతిగాలంక మాడుతాలినయుండు। కాల్చిదగ్ధముజేసె కడువింతగా
ను॥ లంకబొత్తిగమండి పొంకమంతయుబోయె। అన్నివస్తువులపుడు అగ్ని
లోగలసె॥ పొగలుమంటలచేత పూర్తిగానిండుకొని। కాలుచుమహారూపంబు

గోలుపోవుచును। భస్మమై చెడిలంక పాడుపడియుండంగ। క్రూరులుగాను
న్న వీరరక్కసులు॥ కోపాగ్ని రాలంగ కూడుకొనియేచించి। పరిఘత్రిశూ
లములు పట్టిసంబులును॥ ముసలగదలునుమరియు ముద్గరంబులు మొదలు
ఆయుధంబులుబట్టి హనుమంతుడాసి॥ ఘోర యుద్ధము సేయు వీరహనుమం
తుండు। వైరిదానవులార వ్రిరవీగకుడి॥ అనిబలికిహనుమంతు తనవాలము
నుద్రిప్పి। అరక్కసులగొట్టి హతముగావించె॥ ఆలంపదహనంబు అశోకవ
నత్రయము। గావించిహనుమంతు గాలిచుండంగ॥ రాక్షసభటులంత ర
మ్య మేడలపైని। ఆశ్చర్యభయములను అంజనీసుతుని॥ వీక్షించుచుండంగ
వింతబడిగంధర్వ। విద్యాధరులుసిద్ధ విమలకిన్నరులు॥ కింపురుషమునిగణ
ము కీర్తించుచునుమిగుల। కొనియాడుచుండంగ హనుమంతుడంత॥ తన
వాలమార్పుటకు త్వరగాను వార్ధికి। జనుదేరుచుండంగ జానకినిసరము॥
కలుసుకొనివీనులకు కడుసంభ్రమలరంగ। శుభవార్తనీగతి చోద్యముగ
చెల్పె॥ వినుముసీతాదేవి హనుమంతుకారకీవు। చింతింపపనిలేదు ఎంతమా
త్రంబు॥ మారుతాతనయుండు తీరుగాకట్లన్ని। తెంచుకొనిరక్కసుల దిట్టం
గాను॥ చెండాడి తెగటార్చి మెండుబలములుజూపి। దిక్కులనన్నిటిని పిక్క
టిలజేసె॥ వాలంబునందుండు భీలమంటలచేత। లంకభవనములన్ని శంకలే
కుండ॥ కాల్చిభస్మముచేసి కడుక్షేమమునునుండె। ఆపదేమియులేదు అత
నికెప్పుడును॥ పరమబల్కినయట్టి సంతోషవాక్యములు। అమృతసమముగ
తోచె నతివచెవులకును॥ అపుడుసీతాదేవి హర్షంబునొందుచును। ఆశ్చ
ర్యసంభ్రములనలరుచుండంగ॥ ఆసమయమందునను అంజనీతనయుండు।
కాలినలంకెల్ల కనులవీక్షించి॥ తనివినొందుచునుండ తనమానసములోన।
దలచిసీతనుమిగుల తత్తరమునొంది॥ కోపాగ్నిచేనేను కోరిలంకనుగాల్చి।
ఘోరప్రతివందంబు బొత్తిగామరచి॥ యీచెడ్డకార్యమును యొడలుదెలి

లం॥ కాలినప్పుడు సీతనుగురించి హనుమంతుడు చింతించుట.

యకజేసి। స్వామిఘాతకుడైతి నేమిసేయుదును॥ కోపములుగలవారు గురు
వులయందైన। పరనింద మొదలైనపాపములకైన॥ సంశయముబడరెవరు కిం
కేమియునులేక। కోపమెప్పుడుఘోర పాపహేతుయుండు॥ మహానీయ్యులేవేళ
మంచిచెడ్డలుజూచి। మరిపనులుజేయుదురు మందుడైనేను॥ విపరీతపనిజేసి వె
ర్రినైతిసేయకట। అగ్నిజ్వాలలవలన అతివసీతకును॥ భయముగల్గుచునేమి
బాధలపడెనయ్యో। నృపులసన్నిధికెట్టుల నేనుపోగలను॥ మార్యపుత్రుండై

సుగ్రీవునకు నేను। ఏమని చెప్పుదును యేమితోచదుగ । చావుకంటె వేరు సాధనము గనపడదు। అని చింతలను బొంది అంజనేయుండు। మరికొంత సేపటికి మది దెచ్చుకొని తిరుగ। తనమానసములోన తలపోసెనిటుల॥ దశరథసుతునకును తరుణి సీతమ్మకును। దాసుడనై యున్న దనకు నామేన్మట శ్శ్రోగతితోడ అగ్నిసోకకనుండ। ఆతల్లి కేగతి ననలమంటునుగ॥ మరియు సీతాదేవి పరమపావని గనుక। అనలమెట్టులసోకు నామె దేహముకు ॥ అని బలుకుచుండంగ ఆకాశమునసుండి। సిద్ధచారణులపుడు చిత్రముగ బలికె ॥ ఆంజనేయునివంటి అధికమగు బలశాలి। పుడమిలోపల లేడు కడుచిత్రముగను॥ భూజనములందరును భూరిసుతులను జేయ। దానవకోటులను తెగిలి వధియించి॥ అతిభయంకరయమైన అగ్నిమంటల చేత। లంకను హనుమంతుండు శంక లేకుండ॥ కాల్చునసమయములోను ఘనవాలమందునను। అతిఘోరమునమందు అగ్నిలేశంబు॥ కాలకను చల్లగా గంధంబువలెదోచె । పణతి సీతాదేవి భాగ్యమెట్టిదియొ॥ విని మహానుమంతుండు పెనుసంభ్రమము బొంది । బరువారి భూపుత్రి పాదములకొరగి॥ సాష్టాంగములు జేసి చక్కగా నిలువంగ। ఆనంద మొందుచును జానకిటు బలికె॥ వాయుసదనవిము వాయుదేవుడు నీవు గరుమండుముప్పారే ఘనసముద్రము ను ॥ దాటంగనోపుదురు తథ్యంబుగా జపుడా। గాని శత్రుల చేత గ్రహిమ్మ నిమిగుల ॥ ఘోరమగు నిలంక గోటచే మాటించి। కాల్చుటకు నీకంటె ఘనులెవరు లేరు॥ పాడు దనుజులు నిన్ను పట్టి గట్టినయట్టి। ఆగ్రంబులన్నియును భగ్నంబుగాను॥ ఛేదించి వచ్చితివే క్షేమమే నా నీకు। అనలంబు నీమేను నంటకుండగను॥ అతిక్రూరులైనట్టి అసురకోటిని జంపి। అలసటనొందితియును అంజనీతనయ ॥ వారధి నేలాగు తీరుగాదాటెదవు। భయమునాకగుచుండు పవనతనయుండ ॥ నీవు తనుదిగనాడి పోవకుండెడినదనుక। బాయని దుఃఖములు బాసిపోయినవి॥ యీ వక్కరో జైవయుచ్చుట నీవుంటె। కొంతవరకును దుఃఖ సంతాపమణగు॥ గనుక నేడిచ్చోట వెనుకదీయక నుండి । రేపు వెళ్ళుము వత్స పాపరహితుండ ॥ ఓతల్లి సీతమ్మ వోర్పుమీ మాయమ్మ। చింతిని కేటికని శీఘ్రంబుగాను॥ రామ సౌమిత్రులు

సీత హనుమంతునిజూచి సంతోషించుట.

నూ రాజైన సుగ్రీవు। ఘనతరంబైనట్టి కపిసైన్యములను॥ కొనివచ్చి యుచ్చటను దనుజనాథునిద్రుంచి। సాకేతపురముసకు చక్కగా నిన్ను ॥ కొనిపోయి రాముండు జనులెల్ల మెచ్చంగ। రాజ్యమేలుచునుండు రంమ్యంబుగాను॥ అని

బలికిహనుమంతు జనకతనయకు మొక్కి। కలవందిత్వరగాను సలలితంబై
న॥సాలవృక్షంబులును మాలతీవృక్షములు।తాంబూలహింతాల తాలవృ
క్షములు॥లతగుల్మకుంజములు లలితచందనతరులు।అతిభయంకరగతిని ఆ
ర్చుచున్నట్టి॥ సింహశార్ధూలములు చిత్రభీకరముప్పు। గండభేరుండములు
ఖడ్గమృగములును॥ భల్లూకములు మొదలు వనమృగంబులుమరియు। శుక
ములుశారికలు పికబృందములును ॥ మునులుయక్షులుమరియు ఘనమైన
గంధర్వ। కిన్నరకింపురుష కీర్తితంబైన ॥ పర్ణశాలలుగలిగి భాసిల్లుచున్న
ట్టి॥ పర్వతముపైనెక్కి- పవనతనయుండు॥సింహనాధముజేయ చిత్రంబుగా
ధరణి। యాకాశముచుకదలి అదరిపడిపోకె॥అప్పుడుహనుమంతు కుప్పిం
చిదాటుచును। వృక్షములతోనుండు పర్వతమువలెను॥

హనుమంతుడు సీతనుజూచివచ్చుట.

ఆకాశమునకెగసి అతిశీఘ్రగతితోడ। భీకరాకారుడై కేకవేయుచు
ను॥ ఆంజనేయులు జేయు అతిఘోషితంబైన।సింహనాదధ్వనులు చోద్యం
బుగాను॥ కపిముఖ్యులందరికి కర్ణములుసోకంగ। వారుతరులునుగిరులు తీ
రుగానెక్కి॥ కనులజూచుచునుండ ఘనజాంబవంతుండు।కపులతోసీక్రతి క
రుణతోబలికె॥ వినుసహోదరులార హనుమంతుజానకిని। గానకుండినయె
డల కడుమోదగతిని॥ సింహనాదంబులను చెలగటులజేయుచును। వచ్చు
టకుకారణము హెచ్చుగాలేదు॥ జాంబవంతుండిటుల చక్కగాజెప్పుచుం
డ। అతివేగమునవంత నాంజనేయుండు॥ మధ్యసాముద్రమున మైనాకము
నుజూచి। దానిపైనొకమారు తనవ్రేలుమోపి॥ అంబుధినిదాటుచును అతి
వేగమునవచ్చి। మహేంద్రదనగముపై మూరుజాత్మజుడు ॥ ఉరకగాపర్వత
ము ఉదధిలోనికిగ్రుంక। ఆశ్చర్యమొందుచును అంగదుడు ముదలు॥ ము
ఖ్యవానరులంత ముదముతోనుతనపుడు।కౌగలించుకొనుచు ఘనవాయు
సుతుని॥ అధికనుతులనుజేయ అంజనీతనయుండు।చక్కగానంగదుకు జాం
బవంతునకు॥దండప్రణామములు తగనాచరింపంగ।దీవించివారపుడు దివ్య
ఫలములను॥ తెప్పించియుంచంగ యొప్పిదంబుగకపులు। హనుమంతుచు
ట్టు వారక్షమునమండి॥ చక్కగాభక్షించి సరససల్లాపములు। ఆడుసమయ
ములోన అవివజానకిని॥ గాంచివచ్చితినను చు ఘనుడుహనుమంతుండు। చె
ప్పగాకపులెల్ల గొప్పహర్షమును॥పొందివాలంబులను పొడవుగాపైకెత్తి।
మిన్నందియుప్పొంగి మిగులగెంతుచును। యప్పుడుకపులందరును ఆస్థలం

బునవిడచి। దుర్ధరముగ్రుడబోయి తోండ్రితోడుతను॥ ఒకశిలాతలమునందు
నుత్సాహములుమీర। పవనజుండునుజాంబవంతుడునుపనస॥గవయగవా
క్షులును గంధమాధనుడాది। వానరులందరును వరుసగాగూడి॥ ఆమధ్య
రంగమున ఆంజనేయునిబెట్టి। హర్షమునగూర్చుండ అంగదుండపుడు॥ ఆ
నందమొందుచును ఆంజనేయునిజూచి। భాషించెనీరీతి భాసురంబొప్ప॥ త్వ
రితముగజలనిధిని దాటినీవలెనిటుల। వచ్చినవారెచట వసుధలో లేరు॥దివ్య
చరితుడవీవు దేవతులైనాను। నీకునాకెందుకును నిజముగాగారు॥ భావు
త్రిగననీవు పొందుగామాకొక్క। ప్రాణములురక్షించి ప్రబలితివినీవు॥రా
మునినన్నిధికి రమ్మనమేగెదము। అనిబలుకగానపుడు వినిజాంబవుం

హనుమంతుడు జాంబవునితో లంకవృత్తాంతము దెలుపుట.

డు॥ ఆంజనేయునిజూచి ఆమోదమొందుచును। వారధినీవెటుల వడిగదా
టితివి॥ దనుజపట్నంబీవు తగనెట్లుజొచ్చితివి।జనకపుత్రికనెటుల గనుగొం
టివీవు॥ ఆమెనినువీక్షించి యేమనిభాషించె। అసురబృందములోన మస
లితివిరెటుల॥ అనిజాంబవుండడుగ ఆంజనీతనయుండు। కపిసేనలందరిని
గాంచియిటుబలికె॥ మధ్యసంద్రములోను మైనాకుడొచ్చుటయు।సురసవ
చ్చినతీరు చోద్యంగాను॥ సింహికాహింసయును సింధునిస్తరణంబు। లంక
లోజొచ్చుటయు శంకలేకుండ॥ సీతనుగాంచుటయు ప్రీతితోనానతితో,
భాషించుచందమును వనముబెరుకుటయు॥ దానవులజంపుటయు తనరొ
క్కబంధంబు। లంకనుగాల్చుటయు లంకచరితంబు॥ పిదపజానకితోడ ప్రీ
తిసంభాషణయు। జెప్పగాకపులంత చెలగిహర్షించి॥ అపుడమితబలుడైన
అంగదుడుహర్షించి। పలికెనీచంమున వనచరులతోటి॥ జనకసుతదేకుండ
మనమురాముసకడకు। అరుదెంచుటయుమనకు పరువేమిగాదు॥ గనుకమన
మందరము కడలిత్వరగాదాటి। రావణునిపురికేగి రయముతోడుతను॥పూ
నిదీక్షనుమనము జానకినిదెచ్చెదము। రండికాకుండినను రంగుగానాకు॥ఆజ్ఞ
లొసగినయడల అతివేగముననేను, బోయిసీతనుదెత్తు భూరిహర్షమున॥బ
లుడురావణబ్రహ్మ పావకాస్త్రముమొదలు। బాణచయములయొక్క పేర
ముజూపుచును॥నాపైనిసంధించి యేపారకొట్టినను, లెక్కసేయకనేను రొ
క్కసిమువములో॥ దశకంఠుమొదలైన దానవవీరులను। దృంచివచ్చెదనే
ను ధృతులుమీరంగ॥ పవనతనయుండొకడె బాహుబలములచేత। దనుజు
లందరిబట్టి దునుమగలిగుండి। ఘనబలులమైయున్న గజుడుగవాక్షుండు।
గవయుండుమయుడును గంధమాధనుడు। పనసుండునలుడును ఘనజాంబ

కంఠుండు వీరందరును చేర తీరుగా మనకు॥ గనుక మన మందరము కినుక తోడ
మునిగోయి। సీతను దెచ్చెదము శీఘ్రంబుగాను॥ లేకపోతే నేను లిప్తలోపలనో
ము। జానకిని దెచ్చెదను జగము మెచ్చ ॥ అంగదుం డిటులనుచు నాలించి
జాంబవుడు। పోమరచిపోతివా అంగదా నీవు॥ ఘనుడు సుగ్రీవుండు మాకు సీ
తను వెదుక। బంపగా కార్యంబు ఫలియించెనిపుడు॥ అంతటి తోడ చాలు అల
నాడు రాముండు। రంగంబులోపలను కానకు నిజముగ॥ ఘనప్రతిజ్ఞను జేసి క
నిబెట్టియున్నాడు। గనుక మన మిప్పుడేమి పెనగి జూడకను॥ రాముని బాలికిని

॥ కపులు సుగ్రీవుని వనములో జొచ్చుట. ॥

రండిపోదామనగ। హనుమంతునాజ్ఞచే వనచరులు గుంపులు॥ హర్షమానసుల
గుచు అతిశీఘ్ర రాకృతులు। మేరువు దగిలినల తీరుగా వారు॥ గురుగజంబుల
బోలి మహిత తేజముతోడ। అంబరంబున కెగసి అద్భుతముగాను॥ వసుదే
రివాకంత ఘనముగా విలసిల్లు। పుష్పఫలములతోడ పూర్తిగా నిండి॥ నం
దనవనము వలె సుందరతరమగుచు। [illegible] సుగ్రీవుమా
మ॥ కాపులోనున్నట్టి కడు దివ్య మధువనము। ప్రవేశించినను హెచ్చు
గానపుడు॥ అంగదుని శిలవంది అప్పుడు వనచరులంత। [illegible] నను చెల
గి వేడుకను॥ పొట్టనిండా పళ్ళు దిట్టముగ భక్షించి। [illegible] గానందము దిరు
గుచుండంగ ॥ కొన్ని చెట్ల కొమ్మలను కోసి [illegible] విసురుచును తేనె
[illegible]లు విసగకను ద్రావి॥ ఎక్కువగు తేనియల మిక్కుటముతో మిక్కిలి మనమున త
మతోకలను పైకి తక్కుచును మురియ॥ గంతులను వేయుచును గట్టిగా నార్చు
చును। ఆడుచును పాడుచును హాయిగా వారు॥ కొందరు [illegible] దొమ్మిగా
వ్రేలుచును। నేలనుగూలుచును నెయ్యంబుతోడ॥ తమ [illegible] ములనుంచి
దాటిగంతుచు నేల। బ్రాకుచును చెట్లపై పరమమోదమున॥ పండిన చెట్టు
పై పెరగంగ నొకడెక్కి। ఫలములను దిను వాడు వరుస నొకడు॥ వానిచే
ఫలములను పూర్తిగా కోసి వేగ। బరునాకుచుండగ [illegible] డొచ్చి॥ ఆ
ఫలములనుగొనుచు నతివేగమున బోవ। వేరొకడు [illegible] గాను॥
వాటినిలాక్కొనుచు సూటిగా మింగుచును। ఒక్కడొకమ్రానుపై మరియొ
కండెక్కి॥ వానిశిరమందునను వరుసగా వనచరులు। దొంతులుగా నెక్కి విం
తగానాడు॥ సమయంబులోపలను సత్వరముగా నొకడు। వచ్చి [illegible] గత
న్న వానరుల దొంతి॥ నేలగూలుచు వారు కోలాహలము గాను ఫలములను మె
క్కుచును పామహర్షమున। తేనియల ద్రాగుచును పూవుకుసుమంబులను మొ
గలు కాషులును మొదలంట దెంపి। కొమ్మలను మాత్రంబు నెమ్మదిగా విడి

చి॥ తక్కినవన్నియును ధ్వంసంబుచేసి। ఘనమైనమధువనము గాసిజేయు
మకపులు। బహుభంగులీక్రీతి పడిపొర్లుచు ను॥ వనము [illegible] ఘనమ్న వన
చరులంతటను। అతికోపమొందుచును [illegible]
[illegible] జేయుటయుచిత [illegible] డనగా [illegible]
అతి [illegible] వనచరులనుబట్టిని వాలాయముగను॥ ఫలములనుదిను
[illegible] భయమువలదనిబలుక [illegible] ఉండగను। వనమం
దు [illegible] మ్మరుచు [illegible]
అంగదు [illegible]
వనపాలురబట్టి వనచరులంతటను। [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] బకుదాని [illegible]
[illegible] ఘనమున [illegible]
చు తాను [illegible]
చిసూటిగాబలికె॥ వెరవకుండగ నాకు నరిగింపవేగ [illegible]। ని [illegible]
ప్పించి చిన్నబోయి [illegible]॥ దధిముఖుడంత తన్ను త్వరగముతో [illegible] డునను। అంగ
దపీసం [illegible] హనుమంతుమొదలు॥ వనచరులందరును వనములో పల [illegible]।
ఎన్నిజెప్పినగాని మన్నించకుండ॥ ఫలములను తేనియలు పడదొబ్బి [illegible]
చును। మొక్కవనమంతయును మిక్కుటంబుగను॥ [illegible]
నుండంగ। మాదిమిక్కిలిమమ్ము మోదిరంతయును॥ అపుడు సుగ్రీవుండు ఆ
త్మలోపల నెరిగి। అవనిజను గనుగొనుచు నంగదుడు హనుమ। ఆనందమయుల
గుచు హోయిమధువనమందు॥ [illegible] చున్నారు కోర్కె దీరంగ॥ అట్లు
గాకుండినను అన్యులు మనవనము। ఘోరశక్యమా చూడ చోద్యమునగాన॥
జానకిని హనుమంతు గానకుండిన యెడల। అతిబుద్ధియుతుడైన అంగదుడు
హనుమ॥ మున్ను దేవాసురులకన్నెత్తి మనవనము జూడ లేకుండగ నేడు వన
చరులు॥ ఘోరజాలరనిబలికి తగ [illegible] దధిముఖుని। [illegible] బలికి [illegible]

ముతో దుతను। సీతను గనుగొనుచు ప్రీతితో హనుమంతు, వచ్చినందున వారి
వనములో జొచ్చి। ఏమి జేసినగాని హెచ్చుగా వారికివి। చెల్లవలయును వినుము
కొప్పెదను నీకు॥ అప్పుడు రాముండు అనుజుండు లక్ష్మణుడు। సుగ్రీవు గనుగొనుచు
మాటిగా నడుగ॥ జనక జను గనుగొనుచు హనుమంతుడిటు వచ్చె। కార్యసఫలం
బాయె ఘనులార నేడు॥ ఆమాటలాలించి ఆ రామలక్ష్మణులు। మోదవారాసి
లో మునిగి తేలిరిగ॥ అపుడు సుగ్రీవుండు హర్షంబుతోడుతను। దధిముఖుని వీక్షిం
చి తగ నిటులబలికె॥ చింతనీవొందకుము సంతోషమును బొందు। అంగదాదు
లుమనకు నధిపుడై నట్టి॥ రాము కార్యంబులను రయముగా నెరవేర్చి। ఏతెంచి
నందునను ఏమి జేసినను॥ వారు పూజ్యులుమనకు మారు బలుకగరాదు। శీఘ్రి
ముగ నివు బోయి చేతులను మోడ్చి॥ సాష్టాంగములు జేసి సద్భావమున జూచి।
అత్యాదరముతోడ అంగదాదులను॥ క్షమియింపుడని వేడి జవముగా వార
లను। నేమకమ్మన్నట్టు నేర్పులలరంగ॥ దెలిపి వేగంబిటకు తెమ్మనుచు బలుకంగ।
దధిముఖుండే తెంచి తగినవిధములను॥ ఆదరింపుచు వేగ అందరిని బిలువంగ।
హర్షమానసులగుచు హనుమంతు మొదలు॥ వనచరులందరును ఘనులైన

హనుదాదులు రాముని యొద్దకు వెళ్ళుట.

సుగ్రీవు। రామచంద్రునియును జలక్ష్మణేశ్వరుల॥ చూడ వేడుకతోడ చోద్యం
బుగా వారు। గగనంబునకు నెగసి కడువింతగాను॥ గంతులను వేయుచును
పంతంబు నార్చును। కేకచును కెవ్వుచును కేకలేయుచును॥ ఆడుచును పాడు
చును అందండు తరువులను। బెరుకుచును తన్నుచును గిరులశృంగములు॥ ది
క్కులన్నియు మిగుల పిక్కటిలు చందమున। కోలాహలధ్వనులు కోరి జేయు
చును॥ ఆనందభరితమున వానరులందరును। వాలములు ద్రిప్పుచును వచ్చు
చుండంగ॥ సుగ్రీవుడీక్షించి సురనుతుండై నట్టి। రామచంద్రునితోడ ప్రేమ
మీరంగ॥ అల్లగుగో వానరులు అతివ జానకి జూచి। వచ్చిన వార్తలను వడిగా
నుమనకు॥ వినిపించుటకు వారు వేడుకలతో నిటకు। అరుదెంచుచున్నారు అతి
వేగముననుచు॥ అనిబలుకుచుండంగ వనచరులందరును। వచ్చి రామున కెదుట
హెచ్చుగా నిలువ॥ ఆంజనేయుండపుడు హర్షంబుతోడుతను। అందరి వనచ
రుల వాజ్ఞలను బొంది॥ రామసౌమిత్రులకు రాజు సుగ్రీవునకు। వందనంబు
లు జేసి వరభక్తితోను॥ కనుగొంటి జానకిని కన్నులారా నేను। క్షేమమా మె
కునచట చెడుగేమి లేదు॥

సీత చందమును హనుమంతుడు జెప్పుట.

అన్నివేళలయందు శ్రీరామ రామనుచు। నరదాత మాయొక్క స్మరణ

చేయుచున్న! ఎప్పుడును మీరాక కెదురుజూచుచునుండు, బాలచంద్రుని
వలెను చాలసుష్కించె! బొత్తిగా కోసవాడి పుష్పమాలిక బోలి! మేనెల్ల
కృశియించె మిగులనామెకును! చెక్కిటను చెయిజేర్చి చింతనొందుచునుం
డు! ఉపవాసములనుండి తపములను జేయు! భూమితనయా మెకుకయ్యె ఘోరి
దుఃఖముతోడ! దైత్యకాంతలనడుమ తడబడుచునుండు! ఈచందమున
నున్న ఇంతిసీతను నేను! మీరుసుగ్రీవుతో తీరుగాచెలిమి! జేసినవైనంబు
వాకిగా మీయొక్క! గుణచరిత్రంబులను గురుతుమీరంగ! ఆమెకునుమీ
యొక్క ఆనవాళ్ళన్నియును! చెప్పగాచెప్పగా చిట్టచివరకును! నన్ను నమ్మి
నవెనుక నా చేతికిసితమవు! దయతోడ నొసగిన తమదుముద్రికను! అందిం
చగా దాని అక్కునను జేర్చుకొని! అతివిచారమునొంద నంతలోనేను! మె
ల్లగా నోదార్చి మెండుబోధలు సేయ! అపుడు తెలివినిబొంది అమ్మసీతమ్మ!
స్వామి శ్రీసుగ్రీవు సర్వకుశలంబడిగి! కొంకుమూటను విప్పి రంగురత్నమును!
ఇదుగో నాచేతికిని ఇచ్చెననిబలుకుచును! శ్రీరామచంద్రునికి చేతికందిచ్చె!
కాంతులు చిమ్ముచు ఘనముగా విలసిల్లు! రత్నంబుతన చేతి రంగుగా బట్టి! తా
నునుతమ్ముండు తత్తరబడి యేడ్వ, సుగ్రీవుమొదలైన శూరవనచరులు!
శోధించి యోదార్చి బుజ్జగించినపిదప! రాముండు లక్ష్మణుడు సామంబుజే
సి! దుఃఖమును దిగవిడచి దివ్యపురుషుండైన! శ్రీరామచంద్రుండు తీరుగా
బలికె! ఎటునేపు నేజూడ అటువేపువైదేహి! కన్నులకెల్లపుడు గానబడు
చుండు! వైదేహి కనుగొనుట వట్టిమాటో నిజమొ! సందేహమగుచుండు
సర్వదా నాకు! ఎన్నడు నా ప్రియురాలు ఎడబాయకుండంగ! ననుగూడియుం
డేటి ఘనురాలు నేడు! ఇంతకాలమునుండి యేరీతినచటుండో! విరహాగ్ని
తోనాకు వింతయగుచుండు! జనకజబాయంగ తనువుప్రాణములేల! గ
నుక సుగ్రీవుండ కడుశీఘ్రముగను! నన్నామెసన్నిధికి తిన్నగాచేకొనుచు!
దుఃఖములు బాపుమా దోమరహితుండ! అనిరామచంద్రుండు అతివిచా
రమునొంద! హనుమంతుడోదార్చి అపుడిటులబలికె! ఆర్నవంబును దాటి
అతిబలాఢ్యుండైన! దశకంఠు బరిమార్చి త్వరగాను మనము! లోకంబు మె
చ్చంగ లోకమాతైనట్టి! సీతనుదేవలెను శ్రీరామచంద్ర! అనిబలికియార్న
వము తమదాటుచందమును! సీతివృత్తాంతమును ప్రీతితోడుతను! వినిపిం
పరాఘవులు విని సంతోషమునొందె! హా యేమినీబలము హనుమంత శూర!

సంపూర్ణము.